

# చీకటి వెలుగు

సామాజిక రాజకీయ అధ్యాత్మిక సాయంకాలపు దిన పత్రిక

నల్లగొండ, హైద్రాబాద్ | సంపుటి : 17 | సంచిక :291 | ఎడిటర్ : కంది సూర్యనారాయణ | 21-02-2026 శనివారం | పేజీలు : 4 | వెల : రూ. 3



చీకటి వెలుగు దినపత్రిక
భాస్కర్ వాణి దిన పత్రిక
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జీలు, ఫొటోగ్రాఫర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండల రిపోర్టర్లు, డీటీపీ ఆపరేటర్లు కావలెను
ఎడిటర్ :
కంది సూర్యనారాయణ
సెల్ : 9848052327




## రాజ్యసభలో తెలంగాణ బిల్లు పాసై 12 ఏళ్లు..


### హరీశ్ రావు పోస్టు

**హైదరాబాద్:** రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు తన ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన క్రమాన్ని తన పోస్టులో ఆయన వెల్లడించారు. 2014, ఫిబ్రవరి 20వ తేదీన తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం దక్కినట్లు చెప్పారు. శాంతియుతంగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమానికి సంకేత - మిగతా3లో

### ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో

## ప్యాక్స్ సిలికా ఒప్పందంపై భారత్ సంతకం

**న్యూఢిల్లీ:** అమెరికాకు చెందిన ప్యాక్స్ సిలికా తో ఇవాళ భారత్ ఒప్పందం కుదుర్చుకున్నది. ప్యాక్స్ సిలికా డిక్లరేషన్‌పై రెండు దేశాలు సంతకాలు చేశాయి. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో రెండు దేశాలు ఈ వ్యూహాత్మక ఒప్పందంపై సంతకాలు చేశాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, అమెరికా ప్రతినిధి సెర్గియో గోర్ సమక్షంలో ఈ డిక్లరేషన్‌పై సంతకం చేశారు. అమెరికా ఆర్థిక వ్యవహారాల మంత్రి జాకబ్ హెల్‌బర్గ్ కూడా పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌పై నమ్మకం కలిగే రీతిలో ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారని, మన ఐటీ సామర్థ్యాన్ని, ట్యాలెంట్‌ను ప్రపంచ దేశాలు విశ్వసిస్తున్నాయని, మన విదేశీ విధానం కూడా అందరిలో నమ్మకం కలిగిస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ల సరఫరా, ఉత్పత్తి, చిప్ డిజైన్ అన్నీ ప్యాక్స్ సిలికాలో భాగస్వామ్యం అవుతాయని మంత్రి అన్నారు. భారతీయ ఇంజినీర్లు అడ్వాన్స్‌డ్ నానోమీటర్ చిప్‌లను డిజైన్ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల పరిశ్రమలకు సుమారు పది లక్షల మంది నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్ అవసరం ఉంటుందన్నారు. అయితే ఆ స్థాయికి అవసరమైన వర్క్‌ఫోర్స్‌ను ఇండియా అందిస్తుందన్నారు. ప్యాక్స్ సిలికా గ్రూపును గత ఏడాది డిసెంబర్‌లో అమెరికా లాంచ్ చేసింది. దీంట్లో కొన్ని కీలకమైన టెక్నాలజీ భాగస్వాములు ఉన్నారు. ప్యాక్స్ సిలికా బృందంలో జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, నెదర్లాండ్స్, యూకే, ఇజ్రాయిల్, యూఏఈ, ఆస్ట్రేలియా దేశాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన, ఇన్నోవేటివ్ సిలికాన్, కృత్రిమ మేధ వ్యవస్థను రూపొందించే ఉద్దేశంతో ప్యాక్స్ సిలికా మొదలుపెట్టారు.




### అదిలాబాద్ కు

## కొత్త ఎయిర్ పోర్టు



**అదిలాబాద్, ఫిబ్రవరి 20:**ఆదిలాబాద్ జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతుంది. జిల్లాలో కొత్తగా ఎయిర్‌పోర్టు కానుంది. ఈ మేరకు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌ను ఎంపీ గోడం నగేష్ విడుదల చేశారు. త్వరలోనే భూసేకరణ పనులు ప్రారంభం అవుతాయని ఎంపీ వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మరికొన్ని ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ పనులు మట్నదలయ్యాయి. తాజాగా.. ఆదిలాబాద్ విమానాశ్రయంపై కూడా కీలక అప్డేట్ వచ్చింది.ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌కు అనుమతి వచ్చిందని ఎంపీ గోడం నగేష్ వెల్లడించారు. త్వరలో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్ ప్రతిని మీడియా ముందు విడుదల చేశారు. ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మరో 10 వేల ఎకరాల గుర్తింపునకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులు రంగంలోకి దిగాక.. మాస్టర్ ప్లాన్‌లో కొంత మార్పులు కూడా జరిగే అవకాశం ఉందని చెప్పారు. జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అనంతరం సోషల్ మీడియాలోనూ ఈ విషయాలను వెల్లడించారు.'ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందింది. జిల్లా ప్రజలకు - మిగతా3లో

### 800 రోజులు పూర్తయినా..

## అమలు కాని ఆరు గ్యారెంటీలు

**సిద్దిపేట:**సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం ప్రారంభించారు.హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయింది. ఆనాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి అందరూ బాండ్ పేపర్ల మీద రాసిచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ, 100 రోజులు కాదు కదా.. 800 రోజులు పూర్తయినా ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలవుతున్న దాఖలాలు లేవని అన్నారు.ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18% రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10,000, ఇంటర్ పాస్ అయితే రూ. 25,000, డిగ్రీకి రూ. 50,000, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి.. ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. కనీసం కేసీఆర్ గారు ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు కూడా రావడం లేదని అన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభకు సిద్ధరామయ్య ని తీసుకొచ్చి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపింది.



వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ అని చెప్పి రాహుల్ గాంధీ - మిగతా3లో

### 'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం..

### హైదరాబాద్

# అనువైన ప్రదేశం

**: ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి**

**ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష**

**జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 :** ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు.

**ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న సీఎం..**

ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ - మిగతా3లో

### కవిత పార్టీ

# టీపీజేపీ?

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:**ఈ ఏడాది మేలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. మే మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీ పేరు ప్రకటిస్తామని, పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని కూడా హింట్ ఇచ్చారామె. అంతేకాదు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని.. నా మొదటి ఛాయిస్ సిద్ధిపేట.. రెండో ఛాయిస్ బోధన్ అని కవిత చెప్పారు. ఈ క్రమంలో కవిత పార్టీ పేరు ఇదే అన్న ప్రచారం జరుగుతోంది. కవిత తన పార్టీ పేరును టీపీజేపీ గా నిర్ణయించినట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నామకరణం - మిగతా3లో



### అజారుద్దీన్ కు

# పదవీ గండం



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:**అనూహ్యంగా మంత్రి అయిన అజారుద్దీన్‌ను పదవీ గండం వెంటాడుతోంది. గతేడాది జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటికే మూడున్నర నెలలు గడిచిపోయింది. కానీ అజార్ ఇప్పటివరకు అటు అసెంబ్లీకి కానీ..ఇటు మండలికి కానీ ఎన్నిక కాలేదు. ఆరు నెలల్లోపు ఏదో సభకు ఎన్నిక కాకపోతే ఆయన పదవి ఊస్ట్ అవడం పక్కా.దీంతో అజారుద్దీన్ విషయంపై కాంగ్రెస్ పెద్దలు పెద్ద కసరత్తే చేస్తున్నారట. అజారుద్దీన్‌ను పదవీ గండం నుంచి గట్టెక్కించేందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ స్కెచ్ వేస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు - మిగతా3లో

# మళ్లీ తెరపైకి సెంటిమెంట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:**తెలంగాణ రాజకీయాలు మరోసారి సెంటిమెంట్ చుట్టూ తిరుగుతున్నాయి. దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని పాలించిన భారత్ రాష్ట్ర సమితి, ప్రస్తుతం అధికారాన్ని కోల్పోయిన తర్వాత మళ్ళీ పాత అస్త్రాన్నే నమ్ముకుందా? అంటే అవుననే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. కేసీఆర్ సెంటిమెంట్ రాజకీయాలపై ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారాయి.కడియం శ్రీహరి ప్రధానంగా కేసీఆర్ సెంటిమెంట్ వైఖరిని తప్పుపట్టారు. తెలంగాణ సెంటిమెంట్ అనేది కేసీఆర్ సొత్తు కాదని స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో సెంటిమెంట్ ప్రజల ఆకాంక్ష అని, కానీ ఇప్పుడు అది కేవలం రాజకీయ మనుగడ కోసం వాడుకుంటున్న సాధనంగా మారిందని ఆయన ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు లేని సెంటిమెంట్, ఓడిపోయిన వెంటనే కేసీఆర్‌కు గుర్తుకు రావడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కంటే భావోద్వేగాల ద్వారానే పబ్బం గడుపుకోవాలని చూడటం సరికాదనేది శ్రీహరి వాదన. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, ప్రతిసారీ సెంటిమెంట్ పేరుతో ఓట్లు అడగడం చెల్లదని ఆయన



హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు - మిగతా3లో

# సంపాదకీయం

## ఏఐ క్యాపిటల్‌గా భారత్

అమెరికా వాణిజ్య ఆధిపత్యం, చైనా ఒంటెత్తు పోకడలకు భిన్నంగా భారత్ ఒక 'మూడవ మార్గాన్ని' ప్రపంచానికి పరిచయం చేయబోతున్నదని చెప్పవచ్చు. కీలకమైన సంస్థల డేటా సెంటర్లు ఇండియాలో ఏర్పాటు చేస్తుండటంతో అంతర్జాతీయంగా కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేయాలి? దాని పరిమితులు పరిధులు కూడా నిర్ణయించే దిశగా అడుగులు వేస్తున్నది. ఈ సదస్సు చివరిరోజున అంటే ఫిబ్రవరి 20వ తేదీన భారత్ 'ఢిల్లీ డిక్లరేషన్' పేరిట ఓ డ్రాఫ్ట్ విడుదల చేయబోతున్నది. అది భవిష్యత్తులో ఏఐ ఎలా పనిచేయాలన్న విధివిధానాలకు మార్గదర్శకంగా నిలవబోతున్నది. ఇప్పటికే ప్రధాని డీప్ ఫేక్ లాంటి సమస్యలను బహిరంగంగానే లేవనెత్తారు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం ఎలా ఉండాలన్నది డిక్లరేషన్‌లో చర్చకు రానున్నది. ఇక ఏఐ కేవలం అభివృద్ధి చెందిన దేశాలకు మాత్రమే పరిమితం కాకు దదని.. ఆఫ్రికా వంటి పేద దేశాలకు కూడా అందేలా చూడాలని పిలుపు ఇవ్వనున్నారు.. మొత్తంగా ఏఐకి భారత్ క్యాపిటల్ అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంతిమంగా భారత్ ఇప్పుడు కేవలం ఒక మార్కెట్ మాత్రమే కాదు.. ఏఐ ప్రపంచానికి మార్గదర్శి లేదా దిక్సూచిగా మారబోతోంది. భారత్ ఏఐ హబ్‌గా మారడానికి ఉన్న అవకాశాలు మరే దేశానికీ లేవన్నది వాస్తవం. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి. డేటా వైవిధ్యం.. భారత్‌లోని భాషలు, సంస్కృతులు, భౌగోళిక పరిస్థితులు ఏఐ అల్గారిథమ్స్ శిక్షణకు అద్భుతమైన ముడిసరుకు.. ఇక్కడ ఒక ఏఐ మోడల్ సక్సెస్ అయిందంటే, అది ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా పనిచేయగలదని అంతర్జాతీయంగా పేరొందిన టెక్ కంపెనీలు నమ్ముతున్నాయి. అందుకే అమెరికాలోనే ఉచితంగా ఇవ్వని ఏఐ అత్యాధునిక మోడళ్లను ఇక్కడ ఉచితంగా అందజేస్తున్నాయి. ఇక డెమోగ్రాఫిక్ డివిడెండ్.. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభాతోపాటు ఇంగ్లిష్ మాట్లాడే సాంకేతిక నిపుణులు భారత్ సొంతం. ఇది అంతర్జాతీయ సంస్థలను అయస్కాంతంలా ఆకర్షిస్తున్నది. దీంతో పాటు ప్రధానమైన మరో అంశం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.. యూపీఐ లాంటి వ్యవస్థల ద్వారా సామాన్యుడిని డిజిటల్ పరిధిలోకి తెచ్చిన అనుభవం భారత్‌కు ఉంది. ఇప్పుడు అదే స్ఫూర్తితో 'ఇండియా ఏఐ మిషన్' సాగుతున్నది. కొన్నేళ్ల క్రితమే భారత ప్రభుత్వం ఒక నిబంధన తెచ్చింది. 'భారతీయుల డేటా (ముఖ్యంగా బ్యాంకింగ్, వ్యక్తిగత వివరాలు) భారత గడ్డపై ఉన్న సర్వర్లలోనే ఉండాలి.' దీంతో గతంలో అమెరికా లేదా సింగపూర్‌లో సర్వర్లు పెట్టుకున్న గూగుల్, ఫేస్‌బుక్, అమెజాన్ వంటి సంస్థలు తప్పనిసరిగా భారత్‌లో డేటా సెంటర్లు నిర్మించా ల్సి వచ్చింది. ఇది ఒక ముందస్తు 'మాస్టర్ ప్లాన్'. అందుకోసమే ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం డేటా సెంటర్ల కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. విదేశీ క్లౌడ్ కంపెనీలు భారత్‌లో డేటా సెంటర్లు పెట్టి ఇక్కడి నుండి ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తే, వారికి 2047 వరకు పన్ను మినహాయింపులు ప్రకటించింది. డేటా సెంటర్లను 'మౌలిక సదుపాయాల' జాబితాలో చేర్చడం వల్ల వీరికి తక్కువ వడ్డీకే రుణాలు దొరుకుతున్నాయి. మైక్రోసాఫ్ట్ సంస్థ హైదరాబాద్, ముంబై, పుణె ప్రాంతాల్లో సుమారు 21.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నది. విశాఖపట్నంలో గూగుల్ తన మొదటి పూర్తిస్థాయి 'ఏఐ హబ్'ను ఏర్పాటు చేయడానికి 15 బిలియన్ డాలర్లు కేటాయించింది. రిలయన్స్, అదానీ వంటి స్వదేశీ దిగ్గజాలు కూడా గిగావాట్ స్థాయి డేటా సెంటర్లను గుజరాత్, మహారాష్ట్ర తోపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్మిస్తున్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో డేటా సెంటర్ నిర్వహణ ఖర్చు (ముఖ్యంగా లేబర్, కన్స్ట్రక్షన్) చాలా తక్కువ. భారత్ సౌర విద్యుత్ రంగంలో దూసుకుపోతున్నది. డేటా సెంటర్లకు కావలసిన భారీ విద్యుత్తును గ్రీన్ ఎనర్జీ ద్వారా అందించడం వల్ల అంతర్జాతీయ కంపెనీలకు తమ 'కార్బన్ ఫుట్‌ప్రింట్' తగ్గించుకునే అవకాశం దొరుకు తోంది. 'డేటా ఇస్ ద న్యూ ఆయిల్' అని మనందరికీ తెలుసు.. ఆ చమురును నిల్వ చేసే 'ట్యాంకర్లే' ఈ డేటా సెంటర్లు.. భారత్ ఇప్పుడు ప్రపంచానికి డిజిటల్ గిడ్డంగిగా మారబోతున్నది. ఏఐ వల్ల కలిగే లాభాల కంటే, దాని మిస్ యూజ్ గురించిన ఆందోళనలే ఎక్కువ. అందుకే నియమ నిబంధనల విషయంలో భారత్ కఠినంగా వ్యవహరించనున్నది. భారతీయ వినియోగదారుల డేటా భారత గడ్డపైనే ఉండాలి. విదేశీ సంస్థలు మన డేటాను 'టెస్టింగ్ ల్యాబ్'గా వాడుకోవచ్చు కానీ, దానిని మనకు వ్యతిరేకంగా వాడకుండా చూడాలి. జర్నలిజం రంగంలో ఏఐ వల్ల తప్పుడు వార్తలు వ్యాపించే ప్రమాదం ఉంది. దీనిని అరి కట్టేలా ఏఐ కంటెంట్‌కు 'డిజిటల్ వాటర్‌మార్క్' తప్పనిసరి చేసే దిశగా చట్టాలు రాబోతున్నాయి. ముఖ్యంగా బ్యాం కింగ్, వైద్యం వంటి రంగాల్లో ఏఐ వాడకంపై స్పష్టమైన గైడ్‌లైన్స్ అవసరం. అంతేకాకుండా కొన్ని దశాబ్దాల కిందట భారతదేశం మెడికల్ డ్రగ్ ట్రయల్స్‌కు బలైంది.. గతంలో జరిగిన 'డ్రగ్ ట్రయల్స్' చేదు జ్ఞాపకాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు జరుగుతున్న 'డేటా ట్రయల్స్' విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. ప్రజలు సమాచారాన్ని పంచుకోవడానికి సిద్ధం గా ఉన్నప్పటికీ, ఆ సమాచారం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. డేటా సెంటర్లు సహా ఇతర వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఎన్ని రాయితీలు ఇచ్చినా డేటా దుర్వినియోగం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నది.

# అయోధ్య... ఆర్థిక అజెండా

**లక్నో, ఫిబ్రవరి 20:**అయోధ్యలో రామమందిర నిర్మాణానికి వ్యతిరేకంగా గతంలో లౌకికవాదులు, మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేసేవి. 'గుడికి డబ్బులు వృథా, బదులు--ఆసుపత్రులు కట్టాలి' అని ప్రచారం చేశాయి. కానీ, మోదీ రామ మందిర సమస్యకు పరిష్కారం చూపడంతోపాటు ఆలయం వృథా అన్న నోళ్లతోనే ఇప్పుడు శెభాష అనిపిస్తున్నారు. 2024 జనవరిలో ఆలయం పునఃప్రారంభించిన తర్వాత అయోధ్య ఆర్థిక పరిస్థితి మొత్తం మారిపోయింది. ఐఐఎం లక్నో 'ఎకనామిక్ రెనాసెన్స్ ఆఫ్ అయోధ్య' కేస్ స్టడీ రామ్ మందిర్ ప్రాంతీయ అభివృద్ధిని స్పష్టంగా ధ్రువీకరించిందిరామ మందిరం నిర్మానానికి ముందు అయోధ్యకు ఏటా 1.7 లక్షల మంది సందర్శకులు వచ్చేవారు. 2024 మొదటి ఆరు నెలల్లోనే 11 కోట్ల మంది అయోధ్యను సందర్శించారు. 2025 కుంభమేళాతో రికార్డు స్థాయిలు. 2025--26కు టూరిజం ఆదాయం రూ.10,000 కోట్లకు చేరనుంది. చుట్టుపక్కల తీర్థక్షేత్రాల సందర్శనలు కూడా పెరిగాయి.చిన్నచిన్న దుకాణాదారులకు ఇదివరకు రోజుకు రూ.500 ఆదాయం రాగా, ఇప్పుడు రూ.2,500 వస్తోంది. ఇక రియల్ ఎస్టేట్ విషయానికి వస్తే.. అమాంతం పెరిగింది. అయోధ్య పట్టణం నుంచి కేంద్రానికి రూ.400 కోట్ల జీఎస్టీ వస్తోంది. టూరిజం పరంగా చూస్తే 2025--26 కు సంబంధించిన అంచనా ప్రకారం.. రూ.10 వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసింది. హోటల్ రూంల విషయానికి వస్తే 2024 వరకు 2 వేల హోటళ్లు ఉండగా, ఇప్పుడు 5 వేలకు పెరిగాయి. రెస్టారెంట్లు గతంలో 200 ఉండగా, ఇప్పుడు 2 వేలకు పెరిగాయి. పేదవాడికి సంబంధించిన రిక్షాల సంఖ్య గతంలో 500లు ఉండగా, ఇప్పుడు 17 వేలకు పెరిగింది, వస్త్ర దుకాణాలు గతంలో 150 ఉండగా ఇప్పుడు 500 లకు పెరిగాయి. హోం స్టేలు, ఇళ్లలో పేయింగ్ గెస్ట్‌గా ఉండే హోం స్టేల సంఖ్య 1136కు పెరిగింది. గతంలో ఒక్కటి కూడా ఉండేది కాదు.'గుడి వృథా' వాదనలు తప్పుగా ఉన్నాయి. మందిరం టూరిజం ద్వారా బదులు, ఆసుపత్రుల నిధులు సొంతంగా వస్తున్నాయి. స్థానికుల ఆదాయం 5 రెట్లు పెరిగింది. ఇది సాంస్కృతిక విశ్వాసాలు ఆర్థిక ప్రగతికి దారి తీస్తాయని నిరూపిస్తోంది.

# నేడు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

## -మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష

మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. యునెస్కో 1999 ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినంగా ప్రకటించింది. 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. బంగ్లాదేశీయులు (అప్పటి తూర్పు పాకిస్తానీయులు ) చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏట ఈ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. 1947 లో భారత దేశం, పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు పాకిస్తాన్ రెండు భౌగోళికంగా వేర్వేరు భాగాలు ఏర్పడింది. ఒకటి తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుతం బంగ్లాదేశ్ అని పిలుస్తారు) రెండవది పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుతం పాకిస్తాన్ అని పిలుస్తారు). సంస్కృతి, భాష మొదలైన వాటిలో రెండు ఒకదానికొకటి చాలా భిన్నంగా ఉండేవి. ఈ రెండు భాగాలను భారతదేశం వేరు చేసింది.తూర్పు పాకిస్తాన్ (ఇప్పుడు బంగ్లాదేశ్), పశ్చిమ పాకిస్తాన్ (ఇప్పుడు పాకిస్తాన్ ) కలిపి మెజారిటీ ప్రజలు బెంగాలీ లేదా బంగ్లా భాష




ఎక్కువగా మాట్లాడేవారు.1948 లో అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూను పాకిస్తాన్ జాతీయ భాషగా ప్రకటించింది. దీనికి తూర్పు పాకిస్తాన్ ప్రజలు అభ్యంతరం తెలిపారు.తూర్పు పాకిస్తాన్ జనాభాలో ఎక్కువ భాగం బెంగాలీ మాట్లాడతారు. ఉర్దూతో పాటు బెంగాలీ కూడా జాతీయ భాషలలో ఒకటిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ధీరేంద్రనాథ్ దత్తా 1948 ఫిబ్రవరి 23 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో లేవనెత్తారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) నిరసనలు చేపట్టారు. భాష సమాన హోదా కోసం ఉద్యమం చేపట్టారు. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం 144 సెక్షన్, ర్యాలీలు, మొదలైనవి ఢాకా నగరంలో నిషేధించింది. ఢాకా విశ్వవిద్యాలయం విద్యార్థులు, సాధారణ ప్రజల సహకారంతో భారీ ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేశారు.1952 ఫిబ్రవరి 21 న ర్యాలీలో పాల్గొన్న వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సలాం, బర్కాట్, రఫీక్, జబ్బర్, షఫియూర్ మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. చరిత్రలో ఇది చాలా అరుదైన సంఘటన, ప్రజలు తమ మాతృభాష కోసం ప్రాణాలను అర్పించారు. పోలీసుల దాడికి నిరసనగా ముస్లిం లీగ్ అదే రోజు పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేశారు. ఉద్యమం పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం చివరకు దిగి వచ్చింది. 1954 మే 8 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో బెంగాలీని రాష్ట్ర భాషలలో ఒకటిగా స్వీకరించారు. 1956 లో పాకిస్తాన్ మొదటి రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు, ఆర్టికల్ 214 లో బెంగాలీ ఉర్దూలను పాకిస్తాన్ రాష్ట్ర భాషలుగా పేర్కొంది. 1971 లో బంగ్లాదేశ్ స్వతంత్రమైనప్పుడు, బెంగాలీ ఏకైక రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టబడింది. యునెస్కో బంగ్లా భాషా ఉద్యమం, మానవ భాష సాంస్కృతిక హక్కులను పురస్కరించుకుని 1999 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రకటించింది.

# మేడ్ ఇన్ ఇండియా గ్లాసెస్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:**భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఒక ప్రత్యేకమైన స్మార్ట్ గ్లాసెస్ ధరించి కనిపించారు. సర్వమ్ కేజ్ అని పిలిచే ఈ గ్లాసెస్‌ను భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ అభివృద్ధి చేసింది. ఇవి సాధారణ గ్లాసెస్ కాదు, కానీ మానవుడిలా తక్షణమే వినగల, అర్థం చేసుకుని స్పందించగల స్మార్ట్ పరికరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారబోతోందని సూచిస్తుంది.సర్వం కేజ్ లాంటి స్మార్ట్ గ్లాసెస్ భవిష్యత్తులో మన జీవితాలను గణనీయంగా మార్చగలవని నిపుణులు భావిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రజల పనిని సులభతరం చేస్తుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. విద్యలో, విద్యార్థులు దీనిని నేర్చుకోవడానికి ఉపయోగించవచ్చు. ఆరోగ్య సంరక్షణలో, వైద్యులు రోగి సమాచారాన్ని తక్షణమే యాక్సెస్ చేయగలరు. వ్యాపారంలో, ఇది ప్రజలు వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా, ఈ సాంకేతికత డిజిటల్, వాస్తవ ప్రపంచానికి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మనకు ఇకపై ప్రత్యేక పరికరం అవసరం లేదు, బదులుగా, అదే పరికరం అన్ని సమయాల్లో మనతో ఉంటుంది. ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఒక ప్రత్యేకమైన స్మార్ట్ గ్లాసెస్ ధరించి కనిపించారు. సర్వమ్ కేజ్ అని పిలిచే ఈ గ్లాసెస్‌ను భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ అభివృద్ధి చేసింది. ఇవి సాధారణ గ్లాసెస్ కాదు, కానీ మానవుడిలా తక్షణమే వినగల, అర్థం చేసుకుని స్పందించగల స్మార్ట్ పరికరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో ఏఐ మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారబోతోందని సూచిస్తుంది.సర్వమ్ కేజ్ అనేది ఏఐ-ఆధారిత స్మార్ట్‌గ్లాస్, దీనిని ధరించినప్పుడు, వినియోగదారునికి వ్యక్తిగత డిజిటల్ అసిస్టెంట్ ఉన్న అనుభవాన్ని అందిస్తుంది. ఈ పరికరం నిజ సమయంలో పనిచేస్తుంది. అంటే మీరు ఏమి చూస్తున్నారో లేదా చెబుతున్నారో అది తక్షణమే అర్థం చేసుకుంటుంది, ప్రతిస్పందిస్తుంది. ఇప్పటివరకు మం మొబైల్ ఫోన్లు లేదా కంప్యూటర్ల ద్వారా ఏఐని ఉపయోగించాము. కానీ ఈ గ్లాసెస్ ఏఐని నేరుగా మన కళ్ళకు తీసుకువస్తున్నాయి. ఇది నిరంతరం స్క్రీన్‌ను చూడవలసిన అవసరాన్ని తొలగిస్తుంది, ఇది మన పనిని చాలా సులభతరం చేస్తుందంటున్నారు నిపుణులు.న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా ఇండియన్ ఏఐ స్టార్టప్ సర్వమ్ ఏఐ తన రాబోయే స్మార్ట్‌గ్లాసెస్ సర్వమ్ కేజ్ గురించి వివరించారు. కంపెనీ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ ఈ పరికరం ఏఐని నేరుగా రోజువారీ జీవితంలోకి తీసుకురావడానికి రూపొందించినట్లు ఒక టీజర్ వీడియోను విడుదల చేశారు. ఈ స్మార్ట్‌గ్లాసెస్ ధరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను కూడా వేదికపై షేర్ చేశారు. కంపెనీ ప్రకారం, ప్రధానమంత్రి మొదట వాటిని



ప్రయత్నించారు.సర్వమ్ కేజ్అతిపెద్ద బలం దాని స్మార్ట్ ఫీచర్లలో ఉంది. ఇవి సాధారణ గాడ్జెట్‌ల నుండి వేరు చేస్తాయి. ఇది మీ ముందు ఉన్న దాన్ని చూడగల చిన్న కెమెరాను కలిగి ఉంటుంది. ఇది రికార్డ్ చేయడమే కాకుండా, ఏఐతో అర్థం చేసుకుని ప్రతిస్పందిస్తుంది. మీరు ఏదైనా అడిగితే, ఈ గ్లాసెస్ తక్షణమే సమాచారాన్ని అందించగలవు. మరో ప్రత్యేకత ఏమిటంటే ఇది పూర్తిగా వాయిస్ ద్వారా పని చేస్తుంది. మీరు ఏ బటన్లను నొక్కాల్సిన అవసరం లేదు. ఇది మీరు చెప్పేది అర్థం చేసుకుంటుంది. దానికి అనుగుణంగా స్పందిస్తుంది. ఇది ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానం అంతగా తెలియని వారికి ఉపయోగించడం చాలా సులభం చేస్తుంది.మరో ముఖ్యమైన లక్షణం రియల్-టైమ్ ప్రతిస్పందన. దీని అర్థం మీరు ఏ ప్రశ్నకైనా తక్షణ ప్రతిస్పందనను పొందుతారు. మీరు దిశలను అడిగినా లేదా సమాచారం అవసరమైనా, ప్రతిదీ ఆలస్యం లేకుండా సహాయపడుతుంది. అదనంగా, ఈ గ్లాసెస్ ఫోటోలు, వీడియోలను కూడా రికార్డ్ చేయగలవు. మీరు మీ ఫోన్‌ను బయటకు తీయవలసిన అవసరం లేదు. మీరు చూస్తున్న వాటిని నేరుగా రికార్డ్ చేయవచ్చు. ఈ ఫీచర్ ముఖ్యంగా ప్రయాణించే లేదా కంటెంట్‌ను సృష్టించే వారికి ఉపయోగపడుతుంది.మరో ప్రత్యేక లక్షణం ఏమిటంటే దీనికి స్క్రీన్ అవసరం లేదు. ఇది ఆడియో ద్వారా సమాచారాన్ని అందిస్తుంది, మీ దృష్టిని, మీ పరిసరాలను కేంద్రీకరించి ఉంచుతుంది. ముఖ్యంగా, ఈ పరికరం భారతీయ భాషల కోసం కూడా అభివృద్ధి చేయడం జరుగుతోంది. దీని అర్థం ఇది హిందీ సహా ఇతర భాషలలో పనిచేయగలదు. ఇది భారత్ వంటి దేశానికి చాలా ముఖ్యమైనది.భారత్ మండపంలో జరిగిన ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ స్మార్ట్ గ్లాసెస్ ధరించి వాటి గురించి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి మోదీ కొత్త టెక్నాలజీని ఉపయోగించినప్పుడు, అది దాని ప్రాముఖ్యతను ప్రదర్శించింది. భారతదేశంలో అభివృద్ధి చేసిన టెక్నాలజీలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, స్వావలంబన కోసం కృషి చేస్తోందని ఇది సూచిస్తుంది. సర్వం ఏఐ వ్యవస్థాపకుడు దీనిని ఒక పెద్ద విజయంగా అభివర్ణించారు.సర్వమ్ ఈ స్మార్ట్ గ్లాసెస్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, అనేక రంగాలలో కూడా పనిచేస్తోంది. ఈ కంపెనీ భారతీయ భాషల కోసం స్పీచ్ మోడల్‌లను అభివృద్ధి చేస్తోంది. అదనంగా, ఇది డాక్యుమెంట్లను డిజిటలైజ్ చేయడంలో సహాయపడే సర్వమ్ అక్షర్, వివిధ భాషలలో కంటెంట్‌ను సృష్టించడంలో సహాయపడే సర్వమ్ స్టూడియో వంటి ఇతర ఉత్పత్తులను అభివృద్ధి చేసింది. సారస్ అనే స్పీచ్ మోడల్ కూడా అభివృద్ధి చేయడం జరిగింది. ఇది స్వరాలను బాగా గుర్తించగలదు. ఇవన్నీ భారతదేశం కోసం ప్రత్యేకంగా దాని ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యవస్థలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.భారత ప్రభుత్వం ఏఐని ప్రోత్సహించడానికి మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ కింద వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. దేశంలో ఏఐ పరిశోధనను బలోపేతం చేయడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, కొత్త టెక్నాలజీలను అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఈ మిషన్ కింద, భారతీయ భాషా ఆధారిత ఏఐ నమూనాలను అభివృద్ధి చేయడానికి అనేక బృందాలను ఎంపిక చేశారు. పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేయడానికి వేలాది ∔ాఖ లు కూడా అందుబాటులో ఉంచారు. సర్వం కేజ్ వంటి ఉత్పత్తులను ఈ మిషన్‌లో భాగంగా పరిగణించవచ్చు, భారతదేశం ఇప్పుడు ఏఐ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఇది నిరూపిస్తుంది.సర్వం కేజ్ లాంటి స్మార్ట్ గ్లాసెస్ భవిష్యత్తులో మన జీవితాలను గణనీయంగా మార్చగలవని నిపుణులు భావిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రజల పనిని సులభతరం చేస్తుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. విద్యలో, విద్యార్థులు దీనిని నేర్చుకోవడానికి ఉపయోగించవచ్చు. ఆరోగ్య సంరక్షణలో, వైద్యులు రోగి సమాచారాన్ని తక్షణమే యాక్సెస్ చేయగలరు. వ్యాపారంలో, ఇది ప్రజలు వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా, ఈ సాంకేతికత డిజిటల్, వాస్తవ ప్రపంచానికి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మనకు ఇకపై ప్రత్యేక పరికరం అవసరం లేదు, బదులుగా, అదే పరికరం అన్ని సమయాల్లో మనతో ఉంటుంది.

# ‘ఏఐ’ ప్రత్యేక వార్ రూమ్ అవసరం..
# హైదరాబాద్ అనువైన ప్రదేశం

- మొదటి పేజీ తరువాయి

కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు.



రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు.

**భారత్ అలాంటి తప్పిదం చేయొద్దు..**

ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.

**హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్..**

ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

**జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలి..**

స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే ‘ఏఐ స్టార్టప్ విలేజ్’ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.

**భారత్ నాయకత్వం వహించాలి..**

సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# కవిత పార్టీ టీపీజేపీ?

- మొదటి పేజీ తరువాయి

చేసినట్లుగా సమాచారం. తన పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని చెప్పిన కవిత.. అన్నట్లుగానే ఇప్పుడున్న తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చేస్తూ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నిర్ణయించారని తెలుస్తోంది. కార్మిక దినోత్సవం రోజైన మే 1న పార్టీ ఆవిర్భావ ప్రకటన చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇక పసుపు, ఎరుపు రంగుల్లో పార్టీ జెండాను రూపొందిస్తున్నట్లు సమాచారం. గతంలో టీడీపీ వెంట బీసీ ఓటు బ్యాంక్ ఉండేది. ఆ ఓటు బ్యాంక్ ను తనవైపు తిప్పుకునేలా పసుపు టచ్ ఇస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో నడుస్తున్న చర్చ.ఇక పార్టీ గుర్తుగా కాగడా లేదా కళ్లజోడు గుర్తుపై కవిత ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేట, బోధన్.. ఈ రెండు చోట్ల నుంచి కవిత బరిలోకి దిగుతారనే టాక్ వినిపిస్తోంది.ఆర్టీసి కార్మికుల సమ్మె విషయంలో బీఆర్ఎస్ పట్టించుకోలేదనే కోపం కార్మికుల్లో ఉంది. బిల్లుల చెల్లింపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంటే బీఆర్ఎస్ ప్రభుత్వం నయం. రెండేళ్లలో ఆర్టీసీలో సింగిల్ పర్మినెంట్ రిక్రూట్మెంట్ లేదని కవిత అన్నారు. ఫ్యూచర్‌లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఉండదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. ప్రధాన ప్రతిపక్షం మేమే అవుతాం.. చూస్తూ ఉండండి అంటూ కవిత అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి మేమే వస్తామని, ప్రయారిటీల ఆధారంగా మేము సమస్యలపై పోరాటం చేస్తున్నామని కవిత చెప్పుకొచ్చారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని కవిత స్పష్టం చేశారు. మా పార్టీ నేతలు మున్సిపాలిటీల్లో గెలిచిన తరువాత వాళ్లకు ఫోన్లు చేసి ఒత్తిడి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తుంది. కొత్త తరహా రాజకీయం కాంగ్రెస్ చేయడం లేదని కవిత అన్నారు.నేను పెట్టబోయే పార్టీ వ్యక్తుల మీద నడవదు.. వ్యవస్థల మీద నడవాలి. ప్రాంతీయ పార్టీ లీడర్ సెంట్రిక్ ఉంటుంది. కానీ, వ్యవస్థ నిర్మాణం జరగాలి. సైద్ధాంతిక పునాది ఉండాలని.. ఆ మేరకు పార్టీ నిర్మాణం ఉంటుందని కవిత చెప్పారు.ఆడవాళ్లు అని అవమానించొద్దు. షర్మిల ఈరోజు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారు. షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ఇక్కడ ప్రజలకు నచ్చలేదు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా..? నా లైన్లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది. తెలంగాణ వాదమే మా పార్టీ మొదటి లైన్ అని కవిత స్పష్టం చేశారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చిన వాళ్లు కేంద్ర మంత్రులు అయ్యారు. కొత్త తరానికి పెట్టబోయే పార్టీలో అవకాశం ఉంటుందని కవిత చెప్పారు

## అదిలాబాద్ కు
# కొత్త ఎయిర్ పోర్టు

- మొదటి పేజీ తరువాయి

ఇది ఒక చారిత్రాత్మక మైలురాయి. దశాబ్దాలుగా ఈ ప్రాంతం ప్రజలు ఎయిర్ కనెక్టివిటీ కోసం ఎదురు చూస్తున్నారు. నేడు ఆ కల సాకారం కాబోతుంది. ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్‌ను ముందుకు తీసుకెళ్లాలనే ఆకాంక్ష నేడు కార్యరూపం దాల్చుతోంది. అధికారికంగా మాస్టర్ ప్లాన్ ఆమోదించారు. త్వరలోనే ఎయిర్‌పోర్టు నిర్మాణం పనులు ప్రారంభమవుతాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అనేక రంగాల్లో ముందడుగు వేస్తోంది. మౌళిక సదుపాయాలకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వాటి ఫలితమే ఈ ముందడుగు.స్థానిక ప్రజల దీర్ఘకాల డిమాండ్‌ను నిజం చేయటం కోసం నిరంతర కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ విమానాశ్రయం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే ఎక్కువ. ఇది ఆదిలాబాద్ జిల్లాకు ఒక మలుపు. మా జిల్లాను ప్రధాన నగరాలకు అనుసంధానిస్తుంది, స్థానిక వ్యాపారాలు, రైతులకు మద్దతు ఇస్తుంది, మా గిరిజన, అటవీ ప్రాంతాలకు పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది, కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఆదిలాబాద్ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.’ అని గోడం నగేష్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

## రాజ్యసభలో తెలంగాణ బిల్లు పాసై 12 ఏళ్లు..

- మొదటి పేజీ తరువాయి

సూచకంగా బిల్లు పాసైనట్లు హరీశ్ రావు తన పోస్టులో పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనట్లు చెప్పారు. కేసీఆర్‌తో కలిసి విక్టరీ సంకేతం చేస్తున్న ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కొన్ని దశాబ్దాల త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం.. చివరకు కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు హరీశ్ తన ఎక్స్‌లో తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అన్నారు.

# మళ్లీ తెరపైకి సెంటిమెంట్

- మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల్లో ‘తెలంగాణ ఆత్మగౌరవం’ అనే అంశం బీఆర్ఎస్‌కు శ్రీరామరక్షగా నిలిచింది. అయితే, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ‘మార్పు’ నినాదంతో అధికారంలోకి రావడంతో, బీఆర్ఎస్ తన పట్టును కోల్పోయింది. అయితే అసెంబ్లీ ఎన్నికలైనా, పార్లమెంటు ఎన్నికలైనా, చివరకు స్థానిక సంస్థల ఎన్నికలైనా కేసీఆర్ మళ్ళీ “తెలంగాణకు అన్యాయం జరుగుతోంది” లేదా “ఆంధ్ర పెత్తనం పెరుగుతోంది” అనే భావజాలాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని కడియం శ్రీహరి తప్పుబడుతున్నారువరుస ఓటములతో నిరాశలో ఉన్న పార్టీ శ్రేణులను ఏకం చేయడానికి బీఆర్ఎస్ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోంది. తమ ప్రభుత్వ వైఫల్యాల నుంచి పక్కదారి మళ్ళించే వ్యూహం కూడా ఇందులో దాగి ఉంది. అధికార కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపే క్రమంలో సెంటిమెంట్‌ను జోడించి ప్రజల్లోకి వెళ్లడం ద్వారా లబ్ది పొందాలనేది వ్యూహంగా కనిపిస్తోంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా ‘ప్రాంతీయ పార్టీయే రక్షణ’ అనే భావనను బలోపేతం చేయడం ముఖ్య ఉద్దేశం.కడియం శ్రీహరి ఒకప్పుడు బీఆర్ఎస్‌లో కీలక నేతగా, ఉప



ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన ఆయుధంగా మారాయి. కడియం వంటి సీనియర్ దళిత నాయకుడు కేసీఆర్‌ను వ్యతిరేకించడం వల్ల, గతంలో బీఆర్ఎస్ వైపు ఉన్న సామాజిక వర్గాల్లో పునరాలోచన మొదలయ్యే అవకాశం ఉంది. కేసీఆర్ మాటలకు మునుపటి పదును లేదని, ఆయన మాటల్లో నిజాయితీ లేదని ప్రజలకు వివరించడంలో కడియం సఫలమవుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో సెంటిమెంట్ అనేది ఎప్పుడూ ఒక పదునైన కత్తి లాంటిది. అయితే, అభివృద్ధి, నిరుద్యోగం, సంక్షేమం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వస్తున్న ప్రస్తుత తరుణంలో, కేవలం సెంటిమెంట్‌తోనే గట్టెక్కడం బీఆర్ఎస్‌కు సవాలుతో కూడుకున్న పని. కడియం శ్రీహరి చేసిన ఘాటు విమర్శలు, కేసీఆర్ భవిష్యత్తు రాజకీయ వ్యూహాలను ఏ మేరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. ప్రజలు ఇప్పుడు ‘భావోద్వేగాల’ కంటే ‘ఫలితాల’కే ప్రాధాన్యత ఇస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అజారుద్దీన్ కు పదవీ గండం

- మొదటి పేజీ తరువాయి

అన్నట్లుగా వ్యూహాలకు పదును పెడుతున్నారట. ఈ దెబ్బతో ఇటు రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ, త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి మార్గం సుగమమం కానున్నట్లు తెలుస్తోంది.అజారుద్దీన్ను ఎమ్మెల్సీగా చేసే ఆలోచనలోనే మంత్రివర్గంలోకి తీసుకుంది ప్రభుత్వం. కానీ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై సస్పెన్స్ వీడటం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం నామినేట్ చేసింది. వీరి నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకం చెల్లదని వారి పదవులను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది.గత ఏడాది ఆగస్ట్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై చర్చించిన మంత్రిమండలి ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గవర్నర్‌కు ఫైల్ పంపింది. అయితే కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకంపై వేసిన కేసులో తాము తుది తీర్పు ఇచ్చేంత వరకు కొత్త నియామకాలు చేపట్టొద్దని సుప్రీంకోర్టు చెప్పడంతో కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. అయితే ఇంతలోపే అజారుద్దీన్ మంత్రిగా పదవి చేపట్టి ఆరు నెలుల పూర్తి అయ్యే పరిస్థితి వస్తుంది. దీంతో కొత్త ఫార్ములాకు ప్లాన్



చేస్తున్నారట సీఎం రేవంత్.వచ్చే ఏప్రిల్ 30 నాటికి అజారుద్దీన్ ఎమ్మెల్సీగానో లేదా ఎమ్మెల్యేగానో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. అలా చేయకుంటే మంత్రి పదవికి గండం తప్పదు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా శాసనసభకు ఎలాంటి ఎన్నికలు లేకపోవడంతో ఇక ఎమ్మెల్సీగానే ఎన్నిక కావాల్సి ఉంది. అయితే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశం సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉంది. ప్రొ.కోదండరామ్, అజారుద్దీన్ను ఎమ్మెల్సీగా నియమించాలని క్యాబినెట్ నిర్ణయించినా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో సస్పెన్స్ కొనసాగుతోంది. అజారుద్దీన్ను పదవీగండం నుంచి గట్టెక్కించేందుకు..రేవంత్ వ్యూహాన్ని రచిస్తున్నారట. ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా ఉన్నవారిలో ఒకరి చేత రాజీనామా చేయించి వారి స్థానంలో అజారుద్దీన్ను మండలికి పంపించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్సీగా రాజీనామా చేయబోయే నేతకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసే అవకాశం ఉందట. అయితే అజారుద్దీన్ కోసం ఎమ్మెల్సీ సీటుకు రాజీనామా చేసే నేత ఎవరో.? రాజ్యసభకు వెళ్లేదెవరో.? వేచి చూడాలి.

## ఉచిత పథకాలు
# దేశ ఆర్థికాభివృద్ధికి దెబ్బ

**సుప్రీంకోర్టు**

**హైదరాబాద్:** దేశంలో పెరుగుతున్న ఉచిత పథకాల సంస్కృతిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశ ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసే విధంగా ఉచితాల పంపిణీ చేయడం సమంజసం కాదని వ్యాఖ్యనించింది.రాష్ట్రాలు ఉచితాలకంటే ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించింది. రాష్ట్రాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అన్నీ ఉచితంగా పంచుకుంటూపోతే అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా మిగలదని పేర్కొంది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచించింది. తమిళనాడు ఎన్నికల వేళ డీఎంకే ఉచిత విద్యుత్ ప్రతిపాదనపై దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.బి

**ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్:**

ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్- 2024లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం విచారించింది. తమిళనాడు ప్రభుత్వ తరఫున సీనియర్ అడ్వకేట్ గోపాల్ సుబ్రమణియం వాదనలు వినిపించారు. బిల్లు చెల్లించలేని పేదలకు సహాయం చేయడం అర్థవంతమైన చర్య అని, కానీ, కానీ ఆర్థిక స్థోమత ఉన్నవారికీ, లేనివారికీ తేడా లేకుండా ఉచితాలు ఇవ్వడం సరైందా? అంటూ సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు తమిళనాడు విద్యుత్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉండి కూడా డబ్బు పంపిణీ చేయడంపై సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ



నిధులను సాగునీరు, విద్యుత్ వంటి దీర్ఘకాలిక అభివృద్ధి పనులకు ఎందుకు కేటాయించకూడదని అడిగారు. డైరెక్ట్ క్యాష్ ట్రాన్స్‌ఫర్ నగదు బదిలీ, విధానాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు గౌరవంగా బతకడానికి మీరు ఉపాధి మార్గాలను సృష్టించాలి. ఉదయం లేచినప్పటి నుంచి ఉచిత ఆహారం, గ్యాస్, విద్యుత్ ఇస్తూ నేరుగా ఖాతాల్లోకి నగదు జమ చేస్తుంటే, ప్రజలు ఎందుకు పని చేస్తారు? ప్రతిదీ ఉచితంగా దొరుకుతున్నప్పుడు ప్రజలు ఏం పని చేస్తారు. మనం చేస్తున్నది దేశ నిర్మాణమేనా అని సీజేఐ ప్రశ్నించారు.

## 800 రోజులు పూర్తయినా..
# అమలు కాని ఆరు గ్యారెంటీలు

- మొదటి పేజీ తరువాయి

మాయమాటలు చెప్పారు. ఏటా రూ. 15,000 రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసింది. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్ను కేసీఆర్ రూ. 2,000 చేశారు. కానీ కాంగ్రెస్ నేతలు తాము డిసెంబర్లో గెలిచిన మరుసటి నెల నుంచే రూ. 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. 27 నెలలు గడుస్తున్నా ఆ 4000 పెన్షన్ రాలేదు.ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత మరియు చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4,000 పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని డిమాండ్ చేస్తున్నాను. మహిళలందరికీ నెలకు రూ. 2,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని చెప్పి ఓట్లు



వేయించుకున్నారు. ఇప్పటిదాకా ఒక్క మహిళకు కూడా ఆ డబ్బులు ఇవ్వలేదు. తక్షణమే ఈ బడ్జెట్లో మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా నిధులు కేటాయించాలని అన్నారు.గత బడ్జెట్లో అసెంబ్లీలో గొప్పగా స్పీచులు దంచి, బల్లలు చరిచి చెప్పిన పథకాలు ఏవీ అమలు కాలేదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇప్పటికీ కూలీలకు డబ్బులు అందలేదు, పంటల బీమా రాలేదు. యువత కోసం ప్రవేశపెడతామన్న రాజీవ్ యువ వికాసం అమలు కాలేదు. ఏ ఒక్క యువతీయువకుడికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. బడ్జెట్లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారు. కనీసం ఈ బడ్జెట్నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలి. రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా ఈ బడ్జెట్లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## నాంపల్లి సీబీఐ కోర్టుకు
# మరోసారి బాంబు బెదిరింపు..



హైదరాబాద్, ఫిబ్రవరి 20: నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు వచ్చింది. శుక్రవారం కోర్టు సిబ్బందికి ఈ మెయిల్ ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. దీంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లకు కోర్టు సిబ్బంది సమాచారం అందించారు. వారంతా కోర్టు వద్దకు చేరుకుని.. ప్రాంగణంలో న్యాయవాదులు, కక్షిదారులను ఆగమేఘాల మీద బయటకు పంపారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోంది. కోర్టులో బాంబు అమర్చామని.. దీనికి టైమ్ సైతం సెట్ చేశామని.. అది పేలబోతుందంటూ దుండగులు ఈ మెయిల్ ద్వారా సిబ్బందిని బెదిరించారు. దాంతో పోలీసులు కోర్టు ప్రాంగణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. మరో వైపు ఫిబ్రవరి 18వ తేదీ తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడ ఎటువంటి బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. ఇవి నకిలీ బెదిరింపులుగా పోలీసులు నిర్ధారించారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయినే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతలోనే కొన్ని గంటల వ్యవధిలోనే మళ్లీ బెదిరింపు ఫోన్ కాల్ రావడంపై కోర్టులో న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు..

**ఆయనకు అవమానం జరగకూడదు: జగ్గారెడ్డి**

**పరిస్థితులు అనుకూలించకపోవడంతో జీవన్ రెడ్డి ఓడిపోయారన్న జగ్గారెడ్డి**

**కాంగ్రెస్ కష్టకాలంలో ఆయన పార్టీలోనే ఉంటూ పని చేశారన్న జగ్గారెడ్డి**

**ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి**




జగిత్యాలలో సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి రాజకీయంగా ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీలోనే కొనసాగారని, అలాంటి నాయకుడికి పార్టీలో అవమానం జరగకుండా చూడాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా టిక్కెట్లు ఇచ్చి పార్టీ ఆయనను ప్రోత్సహించిందని, కానీ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఆయన ఓడిపోయారని అన్నారు. కానీ ఆయన ఎప్పుడూ పార్టీ గీతను దాటలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా జీవన్ రెడ్డి పార్టీలోనే కొనసాగారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెబుతానని అన్నారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరగకూడదని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని అన్నారు. కాగా, తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ పదవీకాలం వచ్చే ఏప్రిల్ నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 16న తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరేందుకు జగ్గారెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీకి చెందిన మరో సీనియర్ నేత వి.హనుమంతరావు కూడా తనకు అవకాశం ఇవ్వాలంటూ ఇప్పటికే అధిష్ఠానానికి లేఖ రాశారు.

# 15 ఏళ్ల సమయమిచ్చినా మీరేం చేయలేరు..

**నాకు 5 నిమిషాలు ఇచ్చే దమ్ముందా?: రాజాసింగ్**

**మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారన్న రాజాసింగ్**

**ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని సవాల్**

**ఒవైసీ సోదరులపై రాజాసింగ్ ఆగ్రహం**



మజ్లిస్ పార్టీ, ఒవైసీ సోదరులపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు 15 నిమిషాలు అడిగారు, కానీ నాకు ఐదు నిమిషాల సమయం ఇచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజాసింగ్ మాట్లాడుతూ, తమకు 15 నిమిషాల సమయం ఇస్తే హిందువులు లేకుండా చేస్తానని అన్నారని మండిపడ్డారు. 15 నిమిషాలు కాదు 15 గంటలు, 15 రోజులు, 15 నెలలు అవసరమైతే 15 సంవత్సరాలు ఇచ్చినా మీరేం చేయలేరని అన్నారు. మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారు మీరేం చేస్తారని మండిపడ్డారు. కానీ తమకు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని అన్నారు. తాను ఎక్కడకు రావాలో చెప్పాలని అన్నారు. నీ ప్రాంతానికి రావాలా, నీ ఇంటికి రావాలా, ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని అన్నారు. తనకు కత్తి, తుపాకీ ఏదీ వద్దని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డికి స్వల్ప అస్వస్థత

**నిమ్స్ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు**

**వాంతులు, విరేచనాల కారణంగా అస్వస్థత**

**ఫుడ్ పాయిజన్ అయినట్లు చెబుతున్న కుటుంబ సభ్యులు**


మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వాంతులు, విరేచనాల కారణంగా అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. ఆయనకు ఫుడ్ పాయిజన్ అయినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. నిమ్స్ వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. కాగా, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల అంశంలో జీవన్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జగిత్యాలలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సంజయ్ కుమార్ కాంగ్రెస్‌తో కలిసి ఉండటాన్ని జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల జగిత్యాల మున్సిపాలిటీలో ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న తన వర్గానికి 20 టిక్కెట్లు ఇచ్చి, సంజయ్ కుమార్ వర్గానికి 30 టిక్కెట్లు ఇచ్చారని ఆరోపించారు. ఫలితాలు వెలువడిన తర్వాత సంజయ్ కుమార్ వర్గానికి ఛైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# 10వ డివిజన్ అభివృద్ధిపై మేయర్‌తో కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు యాదవ్ భేటీ



**నల్లగొండ:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు యాదవ్ ఆధ్వర్యంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 10వ డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై మేయర్‌తో చర్చించారు. డివిజన్ అభివృద్ధికి కార్పొరేషన్ నుంచి మరింత సహకారం అందించాలని కోరారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, పట్టణ సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కనగల్‌లో ఫాల్గుణ మాస తొలి శుక్రవారం పూజలు



కనగల్ మండలంలోని ధర్వేశిపురం యెల్లమ్మ తల్లి ఆలయంలో ఫాల్గుణ మాస తొలి శుక్రవారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు లక్ష్మీ సహస్ర నామాలతో కుంకుమార్చనలు నిర్వహించి, బియ్యం, చీరలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం అంతటా భక్తుల నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల రాకపోకలతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెరుపు ధర్నా...

**బీసీ సబ్ ప్లాన్ తక్షణ అమలు చేయాలని డిమాండ్**

**బడ్జెట్లో బీసీలకు 55వేల కోట్లు కేటాయించాలి..**

**కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి...**

**బీసీలకు 42% శాతం విద్యా,ఉపాధి, ఉద్యోగ,కాంట్రాక్టుల్లో కల్పించాలి..**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్.**




తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లోని +బఆ గ్ఖుతీని వద్ద మెరుపు ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేసి, బీసీలకు కేటాయించాల్సిన నిధులను పూర్తిగా విడుదల చేసి, ఆ నిధులను బీసీ వర్గాల అభివృద్ధికే ఖర్చు చేయాలని పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ వర్గాలు జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేసి బీసీలకు రావాల్సిన 55వేల కోట్లు ఈ బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు... విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, గృహ నిర్మాణం, వృత్తి అభివృద్ధి వంటి రంగాల్లో బీసీలకు 42 శాతం అమలు చేయాలని అలా జరిగినప్పుడే బీసీలకు నిజమైన లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు గుప్పిస్తూ...ప్రతి ఏడాది బడ్జెట్‌లో బీసీలకు కేటాయింపులు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ నిధులు పూర్తిగా ఖర్చు కావడం లేదని, ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఇది బీసీ వర్గాల పట్ల అన్యాయం మాత్రమే కాకుండా, వారి హక్కుల ఉల్లంఘన అని అన్నారు. ఈ మెరుపు ధర్నాలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,విద్యార్థి సంఘం నాయకులు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ ఐక్యతను చాటారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమానికి బీసీ సంఘాలు కూడా మద్దతునిస్తూ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు..

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్పష్టం**

బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధంగా అమలు చేయాలి...55 వేల కోట్లు బీసీలకు బడ్జెట్లో కేటాయించాలి బీసీలకు కేటాయించిన నిధులను వేరే అవసరాలకు మళ్లించకుండా, వారి అభివృద్ధికే ఖర్చు చేయాలి... బీసీలకు 42% శాతం విద్య,ఉద్యోగ,కాంట్రాక్టుల్లో కేటాయించాలి బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలి ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ వర్గాలకు న్యాయం చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతామని పార్టీ హెచ్చరించింది.

## డబ్బా కొట్టుకోవడానికి ఏముంది..?

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి**



**హైదరాబాద్:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు సంధించారు. ఇటీవల ముగిసిన మునిసిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ అధికార పార్టీకే అనుకూలంగా ఉంటాయని అన్నారు. పనులు కావాలి కాబట్టి సర్పంచ్, మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక శాతం అధికార పార్టీకే ప్రజలు ఓటు వేస్తారు. ఇందులో డబ్బా కొట్టుకోవడానికి ఏముందని ప్రశ్నించారు.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాం

**కమాన్ పూర్ :** జూలపల్లి ములకలపల్లి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గ్రామ సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్, ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ లు పేర్కొన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి గ్రామ రహదారికి ఇరుపక్కల పిచ్చి మొక్కలు మరియు పొదలు పెరగడంతో గ్రామస్తుల సూచన మేరకు ముళ్ళ పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో శుక్రవారం గ్రామంలోకి వెళ్లే రహదారి పూర్తిగా వదలను తొలగించి ప్రజలకు సౌకర్యంగా మార్చారు. దీంతో ములకలపల్లి వాసులు గ్రామ సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయి కుమార్ కు ఉప సర్పంచ్ గడ్డం రాజమహేంద్ర కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి కార్యదర్శి ఆమీనా భాను, వార్డు సభ్యులు పులి లక్ష్మణ్, తాళ్లపల్లి శ్రీనివాస్ బొల్లంపల్లి కుమార్ పులి కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ ఫైట్‌లో... నలిగిపోతున్న అమాత్యులు

**కరీంనగర్, ఫిబ్రవరి 20:** ఆ నియోజకవర్గ రాజకీయాలు ఓ మంత్రికి హెడెక్‌గా మారాయి. కనీసం మంత్రి పదవి దక్కిందన్న సంతోషాన్ని కూడా దూరం చేస్తున్నాయట. సీనియర్ నేతకు.. ఎమ్మెల్యేకు మధ్య జరుగుతున్న పొలిటికల్ ఫైట్‌లో అమాత్యుల వారు నలిగిపోతున్నారట. అధిష్టానం నిర్ణయాన్ని తప్పుపట్టలేక...గురువు గారి మాట జవదాటలేక ఆయన సఫర్ అవుతున్నారట. గురువు తరపున వకాల్తా తీసుకోని అధిష్టానం దగ్గర వాదించలేకపోతున్నారట. ఇద్దరు నేతల మధ్య మంత్రి పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా మారిందనే చర్చ సాగుతుంది. ఇంతకు ఎవరా మంత్రి? ఆయనకొచ్చిన బాధేంటి వరుస ఓటముల తర్వాత ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా గెలిచిన అడ్లూరి లక్ష్మణ్‌కు..రెండో విడత క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి దక్కింది. ఇన్నేళ్ల తన కష్టానికి ఫలితం దక్కిందనుకుంటున్న సందర్భంలో..జగిత్యాల జగడం ఆయనకు హెడెక్‌గా మారిందట. సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్, తన గురువు అయిన మాజీమంత్రి జీవన్ రెడ్డి మధ్య నడుస్తోన్న పొలిటికల్ వార్‌లో అడ్లూరి ఇబ్బంది పడాల్సి వస్తోందట. కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే సంజయ్‌కి సపోర్ట్‌గా నిలుస్తుండటంతో..జీవన్ రెడ్డికి పట్టలేనంత ఆగ్రహన్ని తెప్పిస్తుంది. జీవన్ రెడ్డిని కాదని..సంజయ్‌తో కలిసి నడవడాలంటే మంత్రి ఇబ్బంది పడుతున్నారట. తప్పని పరిస్థితుల్లో నడవాల్సి వస్తే...గురువు గారి గుస్సాకు గురి కావాల్సి వస్తుందట. జగిత్యాలలో అన్నీ తానై నడిపించిన కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి 2023లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కుమార్ హస్తం పార్టీతో దోస్తీ కట్టారు. దీంతో తమను నమ్ముకుని వచ్చారని సంజయ్‌కి హస్తం పార్టీ పెద్దలు ప్రయారిటీ ఇస్తున్నారట. ఇది జీవన్‌రెడ్డికి ఏ మాత్రం నచ్చట్లేదట. ఎప్పటికప్పుడు



మంత్రులు, సమీక్షలు..వేదిక ఏదైనా తన నిరసనను వ్యక్తం చేస్తున్నా..అధిష్టానం మాత్రం జీవన్ రెడ్డిని పట్టించుకోవడం లేదనే టాక్ వినిపిస్తోంది. జగిత్యాల జిల్లా మంత్రిగా వ్యవహరిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ ఇద్దరి మధ్య నలిగిపోతున్నారట. జగిత్యాల జగడంలో ఇన్వాల్వ్ కావాలంటేనే జంకుతున్నారట. ఒక్క అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాత్రమే కాదు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా జగిత్యాలకు రాకుండానే తిరుగు ప్రయాణమవుతున్నారు. సీనియర్ నేతలే జీవన్ రెడ్డిని ఫేస్ చేయడానికి వెనకాముందు ఆడుతున్నారంటే...ఇక అడ్లూరి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. జగిత్యాలలో జరిగే అధికారిక కార్యక్రమాలకు హాజరు కావాలంటే అడ్లూరి ఆలోచిస్తున్నారట. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం లోకల్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి పాల్గొనాలి. లేకపోతే ప్రోటోకాల్ ఉల్లంఘన కింద విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. సంజయ్ కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి సపోర్ట్ ఉందనే కారణంతో ..మంత్రి కూడా సైలెంట్‌గా తన పని తాను చేసుకుంటున్నారట. ఇదే సందర్భంలో జీవన్ రెడ్డికి మద్దతుగా నిలిచి అధిష్టానాన్ని తప్పుపట్టలేని పరిస్థితిలో ఉన్నారట. అధిష్టానాన్ని ఎదిరించడం నాతో సాధ్యమేనా అంటూ గురువు జీవన్ రెడ్డికి సమాధానమిస్తున్నారట. అయినా సరే పార్టీ నిర్ణయాన్ని తప్పుపడుతున్న సందర్భంలో మంత్రి అడ్లూరిపై కూడా జీవన్ రెడ్డి ఓపెన్‌గానే ఫైర్ అవుతూనే ఉన్నారు.ఎదురు సమాధానం చెప్పలేక మౌనంగా మిన్నకుండి పోతున్నారట మంత్రిగారు. అధిష్టానం గీసిన లక్ష్మణ రేఖ దాటకుండా..తన గురువుకు న్యాయం చేయాలంటున్నారట. జీవన్‌రెడ్డికి ఏదో ఒక ప్రోటోకాల్ పదవి ఇవ్వాలంటూ అధిష్టానం దగ్గర పట్టుపడుతున్నారట అడ్లూరి. ఇటీవల జీవన్ రెడ్డి విమర్శల దాడి పెంచుతుండటంతో పాటు..ఆయన ఆగ్రహాన్ని చల్లార్చేందుకు తెరవెనుక ప్రయత్నాల్లో బిజీ అయిపోయారట మంత్రిగారు.ఏదైనా గురువు కోసం జీవన్‌రెడ్డి పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరగడం ఆసక్తికరంగా మారింది. జీవన్ రెడ్డి ఇష్యూ సాల్వ్ అయితేనే అడ్లూరి కళ్లల్లో మంత్రి దక్కిందన్న ఆనందం కనిపించే అవకాశం ఉందంటున్నారు. లేకపోతే మిగితా మంత్రుల బాటలో ఆయన కూడా జీవన్‌రెడ్డి కనిపిస్తే చాలు సైడ్ పోవాల్సిందే అంటున్నారు.

Printed, Published & Owned by **KANDI SURYA NARAYANA,** Printed at Parthasarathi Offset Printers, Prakasham Bazar, Nalgoda - 508 001, T.G
Editor : **KANDI SURYA NARAYANA,** D.No. 5-6-109/B1, Bottuguda Nalgonda-508 001, T.G. Cell : 98480 52327, , **Email : cheekativelunewsdaily@gmail.com**